'స్పందన'కు 11 వినతులు: కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో మొత్తం 11 వినతులు అందినట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. కమిషనర్ ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై నగర ప్రజలు వినతిపత్రాలు అందించారు. ప్రజల నుంచి అందిన వినతులపై శాఖాధిపతులు సత్వరం విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన కార్యక్రమంలో మెప్మా 4, టీపీవో 3, ఇంజనీరింగ్ 2, ప్రజారోగ్య విభాగం 1, హౌసింగ్ 1 చొప్పున మొత్తం 11వినతులు అందాయి. మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కూలీలకు 'ఉపాధి' కష్టాలు

ఎండకు ఇక్కట్లు.. తప్పని అవస్థలు
అరకొరగా వసతులు

ట్రాక్టర్‌లో కూలీలను తరలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- విజయపురం: పేద, బడుగు, బలహీన వర్గాల వారికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వాలు పనులు కల్పిస్తుంది. కానీ పనిప్రదేశాల్లో కలిప్రంచాల్సిన కనీస వసుతులైన తాగునీరు, నీడ కల్పించకపోవడంతో ఉపాధి కూలీలకు కష్టాలు తప్పడం లేదు.

మండలంలో గత పది రోజులుగా సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. భానుడి భగభగ వేడికి మండలంలోని ప్రజలు విలవిలాడుతున్నారు. ఇదిలా ఉండగా ఇక ఆ ఎండలో పనిచేస్తున్న ఉపాధి కూలీల పరిస్థితి చెప్పనక్కరలేదు. కనీస వసతులైన తాగునీరు, నీడ, మజ్జిగ, ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు కూడా లేకపోవడంతో కూలీలకు అవస్థలు తప్పడం లేదు. ఎండ వేడికి కనీసం తాగునీరు కూడా ఏర్పాటు చేయడకపోవడంతో కూలీలు అనారోగ్యానికి గురైతున్నారు.

వారం రోజుల క్రితం విజయపురం గ్రామానికి చెందిన కె.కరుణాకరన్(47) అనే ఉపాధి కూలి ఖండిత కందాలు పనిచేస్తూ ఉన్నట్టుండి గుండెనొప్పి అని కుప్పకూలిపోయాడు. దీంతో తోటి కూలీలు విజయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్యం అందిస్తుండగానే అతను మరణించాడు. ఇదిలా ఉండగా ఎక్కువగా ఉపాధి పనులను అడవుల్లో ఇస్తుండటంతో అక్కడ తాగునీరు కూడా దొరకడం లేదు. పనిప్రదేశంలో సౌకర్యాలు కల్పించాల్సి అధికారులు పట్టించుకోకపోవడంతో ఎండలకు కూలీలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

మండలంలోని కలికాపురం పంచాయతీ నుంచి పన్నురు పంచాయతీ అడవిలో పనులకు ట్రాక్టర్లో కూలీలను తరలిస్తున్నారు. రోజూ రాను.. పోనూ.. 20 కిలోమీటర్లు దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. కొండ ప్రాంతం కావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా మళ్లీమళ్లీ కూలీలను ట్రాక్టర్లోనే తరలిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణనష్టం వాట్లిక ముందే అధికారులు స్పందించి ఉపాధి హామి కూలీలను సురక్షితంగా తరలించేలా చర్యలు తీసుకోవాలి.

మండుతున్న మండలం..

భానుడి తపానికి మండలం మండుతోంది. 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా జనాలు భయపడుతున్నారు. మండలంలో 40డిగ్రీలకు తగ్గకుండా ఉష్ణోగ్రత నమోదు కావడంతో పాటు వడగాల్పులు ఎక్కువగా ఉన్నాయి. దీంతో జాగ్రత్తలు తీసుకుంటున్న ప్రజలు సైతం వడదెబ్బ భారిన పడుతున్నారు. ఇక ఉపాధి కూలీలు చేసే వారి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంటోంది. కనుక ఇకనైనా అధికారులు స్పందించి కూలీలకు కల్పించాల్సిన తాగునీరు, నీడను కల్పించడంతో పాటు అటవీ ప్రాంతాలలో పనులకు తరలించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అటవీ ప్రాంతంలో పనులు చేస్తున్న కూలీలు

వీవోఏల మెర్జింగ్ ఆపాలి

64 సర్క్యులర్‌ను రద్దు చేయాలి.. జిల్లా వ్యాప్తంగా నిరసనలు.. వినతుల అందజేత..

పుంగనూరులో..

ప్రజాశక్తి- పుంగనూరు: వీవోఏల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి తమ సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం చేస్తామని ఆ సంఘం జిల్లా కోశాధికారి వసంత అన్నారు. పుంగనూరు వెలుగు కార్యాలయం వద్ద సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీవోఏల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా మండలాల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వీవోఏలను ఇంటికి పంపించడానికి 64 సర్క్యులర్ తీసుకురావడం దుర్మార్గమని దానిని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమవుతున్నామని తెలిపారు. అందులో భాగంగా దశల వారిగా పోరాటాలు జరుగుతున్నాయని మొదటగా అన్ని మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు తెలిపి వినతిపత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారంలోకి రాగానే రకరకాల పద్ధతుల్లో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని తెలిపారు. మూడు సంవత్సరాల కాలపరిమితిని రద్దు చేయాలని, జెండర్ విధానాన్ని రద్దు చేయాలని, చదువుతో నిమిత్తం లేకుండా ఉన్నవారిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధతం చేస్తామని హెచ్చరించారు.

ఐరాల: వీవోఏల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా మండలాల నిరసనల్లో భాగంగా సోమవారం వెలుగు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమం యూనియన్ నాయకులు కిరణ్ అధ్యక్షతన జరిగింది. ధర్నాలో యూనియన్ జిల్లా అధ్యక్షులు జీను రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీవోఏలను ఇంటికి పంపించడానికి 64 సర్క్యులర్‌ను తీసుకురావడం దుర్మార్గమని దానిని వెంటనే రద్దు చేయాలని తెలిపారు.



వెదురుకుప్పంలో..

ఐరాలలో..

వెదురుకుప్పం: మండలంలోని వీవోఏల సమస్యలపై స్థానిక వెలుగు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం ఎపిఎం కవితకు వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శేషాద్రి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం వీఓఏలను ఇంటికి పంపించడానికి 64సర్క్యులర్ తీసుకురావడం దుర్మార్గమని దానిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

'స్పందన'కు 253 అర్జీలు : జెసి

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ప్రతిసోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డిలతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 253 అర్జీలు రాగా, ఇందులో శాఖల వారీగా రెవెన్యూ శాఖకు సంబంధించి 181, హౌసింగ్ శాఖ 7, నగరపాలక సంస్థ 1, నేషనల్ హైవే 8, సోషల్ వెల్ఫేర్ 1, పంచాయత్ రాజ్ 1, పోలీసు శాఖ 4, వైద్య, ఆరోగ్య శాఖ 5, పింఛన్లు, రేషన్‌కార్డులు 45, అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు, జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు తీసుకుని పరిష్కరించాల్సిందిగా డిఆర్ఓను, జిల్లా అధికారులను ఆదేశించారు.

గ్రామ, వార్డు సచివాలయాలను తనిఖీ చేయండి

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా అధికారులు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు కేటాయించిన గ్రామ, వార్డు సచివాలయాలను పరిశీలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ నుంచి జెసి, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్నకు చెప్పుదాం, స్పందన, జగనన్న పాలవెల్లువ, గ్రామవార్డు సచివాలయం ద్వారా అందుతున్న సేవలు, ఏపీ సేవలు, రీ సర్వే, బర్రెల గ్రౌండ్, ఉపాధి హామీ, పాలఉత్పత్తి పెంపు, నాడు- నేడు, వసతి గహాలలో తాగునీరు, మరుగుదొడ్లు, సంబంధించి జిల్లా అధికారులు, డియల్ డిఓలు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ జిల్లా అధికారులు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు కేటాయించిన గ్రామ,వార్డు సచివాలయాలను పరిశీలించాలని జగనన్నాకు చెబుదాం ద్వారా ప్రజలు ఫిర్యాదులను సమస్యలను 24 గంటలు, 48 గంటలలో పరిస్కారించాలని సబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్న గహనిర్మాణాల సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. వెదురుకుప్పం, గుడిపల్లి, శాంతిపురం, నింద్ర, పులిచెర్ల రొంపిచర్ల, సదుం మండలాలలో 100శాతం లక్ష్యాలను పూర్తి చేశారని చిత్తూరు రూరల్ అర్బన్ గుడిపాల మండలాల్లో 50 శాతం కూడా పూర్తి చేయలేదని గహనిర్మాణ పనుల్లో పోటీతత్వం అలవర్చుకొని గహనిర్మాణాలు పూర్తి చేయాలని పురోగతి తక్కువగా చేసిన అధికారులను ఆదేశించారు.

ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్‌కు
10 ఎకరాల స్థలం కేటాయింపు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

నగరంలో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం 10ఎకరాల స్థలం కేటాయిస్తూ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీచేశారు. నగరంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం పది ఎకరాల స్థలం అవసరం అవుతుందని, నగర శివార్లలో మురకంబట్టు వద్ద సర్వే నెంబర్ 318/3లోని స్థలం కేటాయించాలని నగర కమిషనర్ అరుణ ప్రతిపాదనలను సిద్ధం చేసి పురపాలక శాఖకు సమర్పించారు. దీనిపై స్పందించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి స్థలం కేటాయించడానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి ఉత్తర్వులు జారీ చేశారు.

సమస్యలు నా దృష్టికి తీసుకురండి

సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ ఛైర్మన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

సఫాయి కర్మచారీల సమస్యలు ఉంటే తన దష్టికి తీసుకురావాలని సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ ఛైర్మన్ వెంకటేషన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం మేయర్ అముద, కమిషనర్ డాక్టర్ అరుణలతో కలసి పట్టణంలోని పెద్ద హరిజనవాడ, వెంగళరావు కాలనీలలో పర్యటించారు. అక్కడ ఉన్న సఫాయి కర్మచారీలు చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సఫాయి కర్మచారీలతో మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా సక్రమంగా జీతాలు, యూనిఫారం, చెప్పులు, గ్లౌజులు, సోపులతో పాటు ప్రతి మూడునెలకు ఒక్కసారి వైద్యపరీక్షలు చేయిస్తున్నారా లేదా అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్ద హరిజనవాడలో పనిచేస్తున్న కర్మచారీలు తమకు అన్ని సక్రమంగా ఇస్తున్నారని ఎలాంటి సమస్యలు లేవని, యూనిఫాం ఆరు నెలలకు ఒక్కసారి ఇస్తే బాగుంటుందని కమిషన్ చైర్మన్‌కు వివరించారు. ఆరు నెలలకు ఒక్కసారి యూనిఫారం అందేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్‌కు సూచించారు. వెంగళరావు కాలనీలో డ్రైనేజీ కాల్వ వల్ల వర్ష వస్తే డ్రైనేజీ కాల్వ నుండి మురుగునీరు ఇండ్లలోకి వస్తోందని ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన ఎవ్వరు పాటించుకోలేదని ఛైర్మన్ దష్టికి కాలనీ ప్రజలు తీసుకురావడంతో ఈ సమస్యను వెంటనే పరిస్కారించాలని నగర పాలక సంస్థ మేయర్, డెప్యూటీ మేయర్లు, కమీషనర్‌ను ఆదేశించారు. డ్రైనేజీ కాల్వ నిర్మాణానికి డబ్బులు ఉన్నాయని కాంట్రాక్ట్‌తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని చైర్మన్‌కు కమిషనర్ తెలిపారు. అంతకు ముందు అర్ అండ్ బి అతిథి గహంలో చైర్మన్‌ని జిల్లా కలెక్టర్ జిల్లా సగిలి షన్మోహన్, జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్ వెంట సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, డీఎస్పీ శ్రీనివాస్ మూర్తి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహులు, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌రెడ్డి, మున్సిపల్ హెల్త్ఆఫీసర్ లోకేష్, కౌన్సిలర్లు డీవీఎంసీ సభ్యులు తదితరులు ఉన్నారు.

వెంగళరావు కాలనీలో కార్మికుల స్థితిగతులు తెలుసుకుంటున్న చైర్మన్ వెంకటేషన్

ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, కార్మికులను పర్మినెంట్ చేయాలి
జాతీయ కమిషన్ చైర్మన్‌కు వినతి

కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు సఫాయి కర్మచారీ జాతీయ కమిషన్ చైర్మన్ వెంకటేన్ చిత్తూరు జిల్లాకు విచ్చేశారు. ఈసందర్భంగా సోమవారం ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్, కాంటాక్ట్, అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో సఫారీ కర్మచారి జాతీయ కమిషన్ చైర్మన్‌కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం యూనియన్ గౌరవాధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ కార్మికులను పర్మినెంట్ చేయాలని, చిత్తూరు నగరం విస్తరించినందువలన పారిశుద్ధ్య కార్మికులు సరిపోకపోవడంతో పనిభారం ఎక్కువ ఉందని, దీంతో కార్మికులు ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. యూనియన్ నాయకులు దొరస్వామి, చంద్ర, గంగయ్య, వరలక్ష్మి, వాసు, వినాయక, సురేష్ పాల్గొన్నారు.

ప్రతి 3 నెలలకు వైద్య పరీక్షలు

కర్మచారీల ఫిర్యాదు ఎన్సిఎస్‌కే పోర్టల్ చేయండి
సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేషన్

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ వెంకటేషన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సఫాయి కర్మచారీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేషన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశం హాల్‌లో కమిషన్ చైర్మన్ జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ రిశాంత్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, చిత్తూరు నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ అరుణలతో కలిసి శానిటేషన్ కార్మికులు, కాంట్రాక్టర్లలు, చిత్తూరు, నగరి, పలమనేరు, పుంగనూరు, కుప్పం మున్సిపాలిటీలకు సంబంధిత అధికారులు, కర్మచారీల సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సఫాయి కర్మచారీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సఫాయి కర్మచారీ వర్కర్లు వారి సమస్యలను నిర్భయంగా తెలుసుకోవడానికి జాతీయ సామాజిక న్యాయ, సాధికార మంత్రిత్వశాఖ కింద ఏర్పాటైన జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ అనేది రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్లు తప్పకుండా ఈఎస్ఐ, ఈపిఫ్ సదుపాయం కల్పించాలని, యూనిఫాంలు మూడు జతలు, అందించాలని, ప్రతి మూడునెలలకు ఒకసారి హెల్త్ క్యాంపులను నిర్వహించి వారి వైద్య నిపుణుల చేత పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇన్సూరెన్స్ తప్పకుండా అందరికి చేయించాలన్నారు. ప్రధాన మంత్రి భీమా ఇన్సూరెన్స్ రూ. 20లతో వారికి ఇన్సూరెన్స్ కవరేజ్ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మహిళలు ఎక్కువ మంది పనిచేసే ప్రాంతాల్లో మహిళా అధికారులను ఏర్పాటు చేయాలని వారికి సమస్య ఉన్నప్పుడు మహిళా అధికారి ఫోన్‌నంబర్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. చిత్తూరు, నగరి, పలమనేరు, పుంగనూరు మున్సిపాలిటీల పరిధిలో సఫాయి కార్మికుల సమస్యలు ఉంటే ధైర్యంగా చెప్పవచ్చునని తెలిపారు. ఈడి ఎస్సీ కార్పొరేషన్ నరసింహులు, గహనిర్మాణ సంస్థ పిడి పద్మనాభం, డిఎస్పీ శ్రీనివాస్ మూర్తి, వివిధ మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, డివిఎంసి సభ్యులు, సఫాయి కర్మచారీలు, కాంట్రాక్టర్లు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి..

నేడు సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

సిఐటియు నినాదం వర్గ ఐక్యత, వర్గపోరాం. కార్మికవర్గ ఐక్యత, పోరాటం దక్పథంతో 1970లో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) ఏర్పడింది. 2023 మే30కి 53 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. మొదట్లో చిన్నగా ఉన్నా.. 1970వ దశకంలో రైల్వే కార్మికులను ఐక్యం చేసి 20రోజుల సమ్మెతో ఆనాటి కేంద్రంలోని ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని గజగజలాడించింది. వర్గ పోరాటం లేకుండా ఎలాంటి మార్పులు తీసుకు రావడం సాధ్యం కాదని సీఐటీయూ విశ్వసిస్తోంది. కార్మికవర్గాన్ని వర్గసామరస్య విధానంలో నడిపించే అన్నిరకాల ప్రయత్నాలను సీఐటీయూ ఎల్లప్పుడూ తిరస్కరిస్తూనే వుంటుంది.

భారతదేశంలో పారిశ్రామిక సంస్కతి ఆరంభమైన మద్రాస్, బొంబాయి, అహ్మదాబాద్, కలకత్తా లాంటి నగరాల్లో ప్రారంభమైన కార్మిక సంఘాలు క్రమంగా వస్త్ర తయారీ, నౌకా కేంద్రాలు, బొగ్గు, రైల్వేలు, జూట్, ఇంజనీరింగ్ తదితర పరిశ్రమల్లో ప్రారంభమైన కార్మిక సంఘాలు క్రమంగా ఇతర పరిశ్రమలకు విస్తరించాయి. కార్మికుల సమస్యలపై స్థానికంగా ఆందోళనలు, సమ్మెలు జరిగాయి.

1970లో ఏర్పడిన సీఐటీయూ తన మొదటి మహాసభ కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేయాలని నొక్కి చెప్పింది. ఐక్యపోరాటాల ద్వారానే కార్మిక ప్రయోజనాలను కాపాడగలమని స్పష్టం చేసింది. సీఐటీయూ ప్రారంభ దినాల్లోనే కలసి వచ్చే సంఘాలతో యునైటెడ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్‌కు చొరవ చూపింది. ఈ చొరవ ఫలితంగా అనేక ఐక్యఉద్యమాలు జరిగాయి. 1975లో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీని విధించి నిర్బంధ పాలనను దేశంలోని ప్రజలపై రుద్దింది. కార్మికుల వేతన పెరుగుదలను స్తంభింప చేసి బోనస్‌పై సీలింగ్ విధించింది. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా, కార్మిక వర్గంపై దాడికి వ్యతిరేకంగా కార్మికులనుకదిలించి ప్రతిఘటన పోరాటాన్ని నడపడంలో సీఐటీయూ ముందు భాగాన నిలబడింది. 1977లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోయి జనతాపార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే ఆ ప్రభుత్వం కూడా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండి భూతలింగం కమిటీ సిఫార్సుల పేరుతో జీతాల కుదింపు, డిఏల కోత, పారిశ్రామిక బిల్లును తెచ్చి కార్మిక సంఘాల పోరాటాలను అణచివేయాలని చూసింది. వీటికి వ్యతిరేకంగా ఇతర కార్మిక సంఘాలను కలుపుకుని సీఐటీయూ పోరాడింది. సీఐటీయూ చొరవతో ఏర్పడిన జాతీయ ప్రచార కమిటీ పిలుపు మేరకు 1982 జనవరిలో జరిగిన దేశవ్యాప్త సమ్మెలో కోట్లాది మంది కార్మికులు పాల్గొన్నారు. తర్వాత కాలంలో కూడా జూట్, టెక్స్టైల్, బొగ్గు, స్టీల్, ఆయిల్ వంటి రంగాల్లో ఐక్య పోరాటాలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వ రంగసంస్థల ట్రేడ్ యూనియన్ల సమన్వయ కమిటీ, స్పాన్సరింగ్ కమిటీ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఏర్పాటుల ద్వారా కార్మికవర్గంలో ఐక్యత, ప్రజాపోరాటాలు దేశంలో బలపడ్డాయి. 1991 నుంచి కాంగ్రెస్, బిజెపి, ఏవి అధికారంలో ఉన్నా ప్రైవేటీకరణ, సరళీకరణ, విధానాలకు వ్యతిరేకంగా కార్మికోద్యమం 22 జాతీయ సమ్మెలు జరగడం ప్రపంచ కార్మిక చరిత్రలో ఒక అరుదైన ఘటన. ఇందులో సీఐటీయూ పాత్ర చొరవ విలువైనది. 2014లో అందరికీ మంచిరోజులు అనే వాగ్దానంతో అధికారం లోకి వచ్చిన బిజెపి కార్పొరేట్ రాజ్యాన్ని రూద్దింది. కార్మిక సంస్కరణలు పేరిట కార్మిక చట్టాలను బలహీనపరిచి నాలుగు లేబర్‌కోడ్‌ల ద్వారా కార్మికులను ఆధునిక బానిసలుగా చేయాలని ప్రయత్నం చేస్తున్నది.

సీఐటీయూ ఏర్పడి 53 సంవత్సరాలవుతున్న సందర్భంగా సీఐటీయూ లక్ష్యాలను ఆశయాలను విస్తారంగా కార్మికుల్లోకి తీసుకొని వెళ్ళాలి.

పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి..

కార్మికవర్గాన్ని చైతన్య పరుస్తూ హక్కుల కోసం పోరాడుతున్న సిఐటియు మే 30 నాటికి 53 ఏళ్లు పూర్తి చేసుకుంది. మే 30 మంగళవారం జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికవర్గం సిఐటియు జెండాలను ఎగరవేయాలని పిలుపునిచ్చాం. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కులను వహించాలని చూస్తోంది. అనేక పోరాటాలు త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడుకునేందుకు కార్మిక వర్గం ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తోంది.

- కాంచివరం సురేంద్ర, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

పోరాటాలతోనే హక్కులు సాధించుకుందాం

నేడు కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరిస్తున్నాయి. కనీస వేతనాలు అమలు కావడం లేదు. స్కీం వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావట్లేదు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయడం లేదు. పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కుల సైతం హరించిపోతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికవర్గం ఏకతాటిపై నిలబడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిలబెట్టుకోవడంతోపాటు హక్కుల కోసం ఉద్యమించాలని సిఐటియు పిలుపునిస్తోంది.

- పి.చైతన్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-సోమల: పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని గొల్లపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహేష్ సోమవారం అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడాలని ఆవులపల్లి సెక్షన్ అటవీ అధికారులు అన్నారు. జోగివారి పల్లి పంచాయతీ పరిధిలో పర్యావరణ జీవనశైలి కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, జేపీఎస్ మండల కన్వీనర్ ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ భాషాభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-పుంగనూరు: ఉర్దూ సాహిత్యం, భాషాభివృద్ధి ఉర్దూ అకాడమీ ఉద్యోగుల ధ్యేయం కావాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. సోమవారం స్థానిక ఉర్దూ అకాడమీ గ్రంధాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ గ్రంథాలయ నిర్వహణలో సమయపాలన పాటించాలని, గ్రంథాలయంలో పాఠకుల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. ఎంపీ మిథున్ రెడ్డి అందించిన రూ. రెండు లక్షల ఆర్థిక సహాయంతో గ్రంథాలయంలో సమకూర్చిన విలువైన పుస్తకాలను పాఠకులు, విద్యార్థులు వినియోగించుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ ద్వారా మరిన్ని విలువైన పుస్తకాలు, ప్రధానంగా పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను, ఫర్నీచర్‌ను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి నసీబ్ జాన్, సిబ్బంది సలీం మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

విశేష అలంకరణలో కొండ మల్లేశ్వర స్వామి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు పంచాయతీ, దుద్దే రామానాయుడు కండ్రిగ సమీపంలో అరుణగిరిపై వెలిసిన కొండ మల్లేశ్వర స్వామిని భక్తులు అధికసంఖ్యలో సోమవారం దర్శించుకున్నారు. స్వామివారిని అర్చకులు సుందరంగా తీర్చిదిద్ది, వేదమంత్రాలతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

కాశిరాళ్ళ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-యాదమరి: ఈ విద్యా సంవత్సరంలో కాశిరాళ్ళ హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్‌లో చేరు విద్యార్థులు బైపీసీ, ఎంపీసీ, సీఈసీ గ్రూపులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ రమేష్ బాబు సోమవారం తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో విద్యార్థిని జీవిత తెలుగులో 99 మార్కులతో రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలిచి మొత్తంగా 80 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండలంలో 10 పాసైన బాలికలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం.78935 89074, 62811 20376, 88976 19149 లను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు కనకాచారి, భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, ఉషారాణి, మధు, రాజ రాజేశ్వరి, దామోదరరెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా మానవ హక్కుల మండలి ఐదవ వార్షికోత్సవం

ప్రజాశక్తి-పలమనేరు: ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ప్రపంచ మానవ హక్కుల మండలి ఐదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలమనేరుకు చెందిన అబ్దుల్ సుభాన్‌కు ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డును వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ఎంఆర్ అన్సారీ అందించారు. అంతేకాక సంస్థ కోర్ కమిటీ ఛైర్మన్ ప్రసన్ గోస్వామి, యూపీ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రావు అక్బల్ బహదూర్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి సామాజిక సేవకర్త పాయల్ పోక్వానీ, యూపీ రాష్ట్ర మైనారిటీ మంత్రి వర్యులు ధనిష్ ఆజాద్ అన్సరీ, హిందీ పరిశ్రమకు చెందిన దర్శకులు అనిల్ రాస్తూగీ, నటి రహణ ఫాతిమా, ఫరహానాఖాన్ కార్యక్రమానికి విచ్చేసి బహుమతులను అందజేశారు. మన భారతదేశానికి చెందిన స్మామ్రాట్ సింగ్ దుబాయిలో పోలీసు వ్యవస్థ నందు ఉన్నత పదవిలో ఉన్నారు. వారు మన దేశ పేద విద్యార్థులకు తాను చేతనైన సహాయం చేస్తానని, వీరు వరల్డ్ హ్యూమన్ రైట్స్ అధికారులను సంప్రదించాలని తెలియజేశారు. అంతేకాక నేపాల్ నుంచి వరల్డ్ హ్యూమన్ రైట్స్ కార్యవర్గ సభ్యులు ఈ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఉపాధ్యా యులు, వరల్డ్ హ్యూమన్ రైట్స్ సంస్థ పదాధికారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి సౌత్ ఇండియా అధ్యక్షులు ముజాఫరాలి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చింత శారదా, సాయి కుమార, వరల్డ్ హ్యూమన్ రైట్స్ పదాధికారులు పాల్గొన్నారు. పదాధికారులకు తగిన అవార్డులను అందజేశారు.

అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం లక్ష్యం

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలలో భాగంగా ప్రతి పథకం అర్హులైన ప్రతి కుటుంబానికీ అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. సోమవారం ఎస్ఆర్ పురం మండలంలోని ఎస్ఆర్ పురం సచివాలయం పరిధిలో సికె పురం, ఎస్ఆర్ పురం, ఏపి డబ్ల్యూ పాతపాలెం, యుఎం పురం గ్రామాలలో స్థానిక సర్పంచ్ హరిత కుప్పయ్య, డిప్యూటీ సీఎం నారాయణస్వామి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రజలను సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేవా అని ఆరా తీశారు. సచివాలయం, రైతు భరోసా, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ మొదలగు సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం ఇల్లు లేని నిరుపేద ప్రజలకి తాము వెంటనే ఇంటి పట్టా మంజూరు చేయాలని, శ్మశానం లేని గ్రామాలకు శ్మశాన వాటిక ఏర్పాటు చేయుటకు స్థలం సేకరించాలని, వ్యవసాయ రైతులకు మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులే రాష్ట్రానికి వెన్నుముక అలాంటి రైతుల కోసం రైతు భరోసా, ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో జడ్పిటిసి రమణ, ప్రసాద్ రెడ్డి, ఎమ్మార్వో లోకనాథ పిల్లై, ఎంపీడీవో కష్ణయ్య, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, బలిజ సంఘ అధ్యక్షులు విజయబాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులపై తప్పుడు కేసులా..!

ప్రజాశక్తి-వెదురుకుప్పం: స్థానిక విలేకరుల పైన పోలీసులు తప్పుడు కేసు పెట్టడం ఏంటని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ బి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమవారం గడప గడపకు కార్యక్రమంలో స్వామికి అడుగడుగునా వ్యతిరేకత ఎదురవుతున్నదని తెలిపారు. దీంతో రోజూ ఆయనకు జరుగుతున్న అవమానాలు పత్రికల్లో వార్తలుగా వస్తున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో విలేకరులను భయపెట్టి దారిలో పెట్టుకోవాలన్న ఉద్దేశ్యంతో నారాయణ స్వామి ఎస్పైని ప్రేరేపించి తప్పుడు కేసు పెట్టించారని అన్నారు. నారాయణ స్వామిని నిత్యం విమర్శించే జనసేన కన్వీనర్ యుగంధర్, విలేకరులు జయ చంద్రా రెడ్డి, గోవిందు, రవి, సురేష్ రెడ్డిపై తప్పుడు కేసు పెట్టారని ఆరోపించారు. పెరుమాళ్ళపల్లెకు చెందిన చంగా రెడ్డి మృతికి కల్తీ సారా కారణమన్న అనుమానంతో ఆరా తీసి నందుకు ఎస్పై తప్పుడు కేసు పెట్టారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కేసును ఎత్తి వేసి, ఎస్పైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వారం లోపల న్యాయం జరగక పోతే పోలీసు స్టేషన్ ముందు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు.

ఎస్ఐ లోకేష్‌ను సస్పెండ్ చేయాలి

వెదురుకుప్పంలో నలుగురు జర్నలిస్టులపై అక్రమ కేసు బనాయించిన ఎస్ఐ లోకేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అంజయ్య డిమాండ్ చేశారు. సోమవారం వెదురుకుప్పం మీడియాకు ఈ మేరకు వీడియో విడుదల చేశారు. నలుగురు జర్నలిస్టులపై అక్రమ కేసు పెట్టి నిజాలను దాచాలని ప్రయత్నించడం విడ్డూరం అన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలపై వైసీపీ నేతల నిరసన

ప్రజాశక్తి-పలమనేరు: పేద వర్గాల ప్రజలకు కేటాయించిన ఇళ్లస్థలాలపై ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పలమనేరులో వైసీపీ నాయకులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. పలమనేరు ఎమ్మెల్యే ఎన్ వెంకటే గౌడ పిలుపుమేరకు పట్టణంలో అంబేద్కర్ కూడలి నుంచి లాంగ్ బజార్, జీలని సర్కిల్ మీదుగా మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వరుకు దాదాపు 1000 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించి, కొద్దిసేపు జాతీయ రహదారిపై బైఠాయించి చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటే గౌడ, వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీలకు, బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమరావతిలో ఇళ్ల స్థలాలు ఇస్తుంటే చంద్రబాబు ఓర్వలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పవిత్ర మురళీకష్ణ, పట్టణ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, జేసీఎస్ కన్వీనర్ కోదండ రామయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రొంపిచెర్ల: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దుర్మార్గపు వైఖరి విడనాడాలని జడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర అటవీ, విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ, గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండలంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు దుర్మార్గపు వైఖరిని నిరసిస్తూ జడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోని నిరుపేదలైన అక్కచెల్లెమ్మల పేరిట ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారని తెలిపారు. అయితే టీడీపీ అధినేత చంద్రబాబు, పేదల ఇళ్ల స్థలాలను శ్మశాన వాటికలతో పోల్చి పేదలను దారుణంగా అవమానించారని అన్నారు. టీడీపీ అధినేత దుర్మార్గపు వైఖరిని నిరసిస్తూ రొంపిచెర్ల మండలంలో చంద్రబాబు డౌన్ డౌన్ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. వైస్ ఎంపీపీ విజయ శేఖర్, సర్పంచ్‌లు ఇబ్రహీం ఖాన్, నాగిరెడ్డి, రమణయ్య, వైసీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దాత సీఎం జగన్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బంగారుపాళ్యం సచివాలయం 2 లో వాలంటీర్లకు వందనం, వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాలు సర్పంచ్ పద్మావతి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలలో గత నాలుగు సంవత్సరాలలో 98 శాతం పూర్తి చేసినట్లు, పార్టీల కతీతంగా సంక్షేమ ఫలాలు అందించడంలో వైసీపీ ముందుంటుందన్నారు. గ్రామ వాలంటీర్, సచివాలయాల వ్యవస్థను దేశంలో ప్రారంభించిన ఘనత జగన్‌దే అన్నారు. వాలంటీర్ వ్యవస్థలో ప్రతిభ కనబరిచిన వారికి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులు అందజేసిన ఘనత కూడా రాష్ట్ర సీఎందే అన్నారు. అనంతరం వేరుశనగ విత్తన కాయలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముందుగా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అందిస్తున్న ఒక సెంటు గహాల స్థలాలపై విమర్శించినందుకు నిరసనగా బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ నుంచి దాదాపు ఒక కిలోమీటర్ బైక్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసి, తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి ప్రతిభ పురస్కారాల ప్రదానం

ప్రజాశక్తి-పలమనేరు: వాల్మీకి, బోయ ఉద్యోగుల సంఘం వాల్మీకి దేవాలయ సేవా సంఘం పలమనేరు సంయుక్త నిర్వహణలో వాల్మీకి మహర్షి ప్రతిభ పురస్కారాలను పలమనేరులోని శ్రీవాణి కళాశాల ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో ఈ ప్రతిభ పురస్కారాలను సోమవారం ప్రదానం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయిలో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లలో అత్యధిక మార్కులు సాధించిన 80 మంది వాల్మీకి విద్యార్థులకు ఈ ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయలసీమ రీజనల్ హోంగార్డెన్ కంటైన్మెంట్ జోన్ ఎస్‌పి మహేష్ కుమార్ మాట్లాడుతూ చదువుకోవడంతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించగలమన్నారు. విద్యార్థులు ఇతర విషయాలను పక్కన పెట్టి చదువు మీదే దష్టి సారించాలన్నారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవ చేస్తున్న పలువురికి ఆత్మీయ పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో న్యాయవాది భాస్కర్, గురుమూర్తి, శంకర్, రామ్మోహన్ వెంకటేశులు, శ్రీవాణి కళాశాల ప్రిన్సిపల్ కష్ణమూర్తి రెడ్డి, పూసల రవి, తులసి నాధం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు దుకాణాలకు సెలవు

ప్రజాశక్తి–బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలో మర్చంట్ అసోసియేషన్ వారి విజ్ఞప్తితో ప్రతి నెలా ఆఖరి మంగళవారం సెలవు ప్రకటించిన విషయం విధితమే. సంస్థకు అనుగుణంగా ఈ నెల 30వ తేదీ కుడా కూరగాయలు, హోటళ్లు మినహా అన్ని దుకాణాలు మూసి సెలవుకు సహకరించి, వ్యాపారస్తుల ఐక్యతను చాటి చెప్పవలసిందిగా మర్చంట్ అసోసియేషన్ వారు కోరారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండల పరిధిలోని కత్తెరపల్లె గ్రామంలో వెలిసిన శ్రీద్రౌపదీ, ధర్మరాజుల స్వామి ఆలయంలో సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక హోమాలు, ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ ఆవరణంలో దాత జీలావారి కండ్రిగ గ్రామానికి చెందిన నాందిబోయన హనుమంతయాదవ్, భారతి దంపతులు రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన భారీ ధ్వజ స్తంభాన్ని వేద పండితులు వేద మంత్రోచ్చరణల నడుమ గోవిందనామ స్మరణాలతో భక్తి శ్రద్ధల ధ్వజస్థంభ ప్రతిష్ట జరిగింది. ఆలయంలో శ్రీద్రౌపదీ, ధర్మరాజుల స్వామి ఉత్సవ విగ్రహంతో పాటు శ్రీకష్ణ, భీమ, అర్జున, నకుల, సహదేవుల ఉత్సవాలను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజ కార్యక్రమాలు చేశారు. ఆలయ ఆవరణంలో వెయ్యి మందికి పైగా అన్నదానం నిర్వహించారు. అలాగే వెయ్యి మంది భక్తులకు ధర్మకర్త ధనగిరి రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ సరఫరా చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సి.పద్మనాభరెడ్డి, కుప్పయ్య, రాజగోపాల్‌రెడ్డి, బాబురెడ్డి, వెంకటేష్ రెడ్డి, కృష్ణ మందడి, మునిసుబ్రమణ్యం యాదవ్, భక్తులు పాల్గొన్నారు.

అన్నుల్ క్రెడిట్ ప్లాన్ రిలీజ్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: స్థానిక ఇండియాన్ బ్యాంక్ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ లీడ్ బ్యాంక్ మేనేజర్ యం.శేషగిరిరావుతో కలసి 2023 – 2024 సంవత్సరానికి సంబంధించి జిల్లా అన్యుల్ క్రెడిట్ ప్లాన్ రీలీజ్ చేశారు. 2023– 24 జిల్లా క్రెడిట్ ప్లాన్‌లో ప్రాధాన్యతా రంగం కింద మొత్తం రూ. 12171.00 కోట్ల క్రెడిట్ అవుట్‌లే ఉందన్నారు. దీనికి అదనంగా, రూ.2169.00కోట్లు నాన్ ప్రాధాన్యత రంగానికి కేటాయించబడ్డాయని, ఈమొత్తం క్రెడిట్‌తో ఖర్చు రూ.14340.00 కోట్లు అని తెలిపారు. అలాగే వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలకు కేటాయింపు రూ.9813.00 కోట్లు, ఇది ప్రాధాన్యతా రంగం కింద ఖర్చులో 80.63 శాతంగా ఉంటుందన్నారు. స్మాల్ అండ్ మైక్రో ఎంటర్ ప్రైజెస్ సెక్టార్‌కి కేటాయింపులు రూ.1674.00కోట్లు, ఇందులో 13.75 శాతం ప్రాధాన్యతా రంగానికి కేటాయించబడిందని, ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ.684.00 కోట్లు కేటాయించారని ఇది ప్రాధాన్యతా రంగ వ్యయంలో 5.62శాతంగా ఉందన్నారు. ఎస్‌హెచ్‌జి బ్యాంకు లింకేజీ కార్యక్రమం కింద సుమారు రూ. 1523.81 కోట్లతో సుమారు 29959 ఎస్‌హెచ్‌జి గ్రూపులకు సహాయం చేయాలని ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఇందులో దాదాపు 26864 గ్రామీణ స్వయం సహాయక సంఘాలకు రూ.1274.81 కోట్లు, సుమారు 3095 పట్టణ స్వయం సహాయక సంఘాలకు రూ.249కోట్లతో సహాయం అందించబడుతుందని పేర్కొన్నారు. కమర్షియల్ బ్యాంక్‌ల వాటా రూ.8774.42 కోట్లతో జిల్లా క్రెడిట్ ప్లాన్‌లో 61.18శాతం వాటాగా ఉందని, ఎపిపి 2023–24లో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ వాటా రూ.4375.70 కోట్లతో జిల్లా ప్రణాళికలో 30.51 శాతంగా ఉందన్నారు. డిసిసిబి వాటా రూ.808.51 కోట్లు కాగా 5.63శాతం, మిగిలిన రూ.381.01 కోట్లు 2.65 శాతం, చిన్న ఫైనాన్స్ ద్వారా పంచుకోబడిందని తెలిపారు. జిల్లాలో యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఇండియన్ బ్యాంక్ ద్వారా వివిధ విభాగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, స్వయం ఉపాధి ద్వారా శిక్షణ పొందిన యువత ఎక్కడ పనులు చేస్తున్నారని పరిశీలించి వారికి అధిక ఆదాయం వచ్చేలా మీరు చర్యలు తీసుకోవాలని సంబంధిత బ్యాంక్ అధికారి వారిని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ యం.సెల్వరాజ్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ ప్రసాద్, నాబార్డు డిడి ఎం.సునీల్, శ్రీవాణి కిషోర్ కుమార్ రెడ్డి, డిసిసిబి, సిఈఓ మనోహర్ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: చిత్తూరు ఆర్డీవో కార్యాలయంలో జరగనున్న అంగన్‌వాడీ ఇంటర్వ్యూలకు మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు హాజరుకావాలని సిడిపిఓ వినతశ్రీ సోమవారం కోరారు. గంగాధర నెల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెనుమూరు మండలం తాటిమాకులపల్లె అంగన్‌వాడీలో ఆయా పోస్ట్‌కు, పూతపట్టు మండలం మద్దిలయ్యగారిపల్లి అంగన్‌వాడీలో టీచర్ పోస్ట్‌కు దరఖాస్తు చేసుకున్న వివాహితులైన అభ్యర్థినులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆమె కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-విజయపురం: మల్లారెడ్డి కండ్రికలో సోమవారం మండల వైద్య బృందం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామంలో కొంతమందికి జ్వరం ఉండటంతో ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో అందరూ తాగునీరు వేడిచేసి చల్లార్చి నీటిని తాగాలని విజయపురం మండల వైద్యాధికారి సోమశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో వైద్య బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-సోమల: మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశపు గదిలో ఎంపీపీ ఈశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించనున్న ట్లు ఎంపీడీవో నాగరాజు సోమవారం తెలిపారు. సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, ప్రగతి నివేదికలతో హాజరుకావాలని తెలిపారు.

ప్రజల సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల సంక్షేమానికి నిరంతరం కషి చేస్తున్నారని ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు. సోమవారం నాగిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని గ్రా మాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ నిరుపేదలను బలోపేతం చేసేందుకు ఆర్థికం గా జగన్మోహన్ రెడ్డి కషి చేస్తున్నారని అందుకు అనుగుణంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, మండల కన్వీనర్ , వైస్ ఎంపీపీ జీడి బాబు, తమ్మి రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

16 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

8 మంది అరెస్ట్: డీఎస్పీ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: 16 ఎర్రచందనం దుంగలతో పాటు రెండు కార్లు స్వాధీనం చేసుకుని ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ సుధాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బెంగళూరుకి అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్నట్టు సమాచార రావడంతో సోమవారం ఉదయం మహాసముద్రం టోల్‌ప్లాజా వద్ద సిఐ నరసింహారెడ్డి సిబ్బంది వాహనాలు తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెండు కార్లలో 16 ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలిస్తున్నట్టు గుర్తించి, ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వీటి విలువ రూ.30 లక్షలు ఉంటుందని, అలాగే వాహనం విలువ రూ.10లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులు కోలార్ జిల్లా కేజీఎఫ్ తాలూకా చెందిన అబ్దుల్ రహిమాన్, తిరువన్నమలై జిల్లా జమున మత్తూర్ తాలూకా కుట్టత్తూరు గ్రామానికి చెందిన మహేంద్ర, తిరుపతూర్ జిల్లా తగలకుప్పం గ్రామానికి చెందిన మహదేవన్, వానింపాటి తాలూకా మిట్టూరు గ్రామం చెందిన శివన్, అదే గ్రామానికి చెందిన రంగనాథన్ కుమార్, చిన్నతంబి తిరుపతూర్ తాలూకా కరకు పాలకు చెందిన కాలేయప్పన్, శివశంకర్, రవిలపై అక్రమ ఎర్రచందనం కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్టు డిఎస్పి సుధాకర్ తెలిపారు. ఇమ్రాన్ షరీఫ్ పరారీలో ఉన్నట్టు పేర్కొన్నారు. ఈదాడుల్లో సీఐ నరసింహారెడ్డి, ఏఎస్ఐ మల్లప్ప, హెడ్‌కానిస్టేబుల్ గజేంద్ర, పోలీసులు అస్గర్ ముబారక్, మోహన్ రమణ తదితరులు పాల్గొన్నారు.

సారా విక్రయం కేసులో ఇద్దరి అరెస్ట్

ప్రజాశక్తి-సోమల: సారా విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసిన సంఘటన సదుం మండలంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలు... సదుం మండలంలోని గుండ్లూరు వారి పల్లికి చెందిన రాజేంద్రప్రసాద్ వద్ద ఎనిమిది లీటర్లు, చింతపర్తి వారి పల్లికి చెందిన సయ్యద్ ఖాన్ వద్ద ఏడు లీటర్ల సారా పట్టుకొని ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్పై మారుతి తెలిపారు. సారా తయారీ, విక్రయం ఎవరు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

రైతులు సాగు పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి

ప్రజాశక్తి-యాదమరి: రైతులు సాగు పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి పొందవచ్చునని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి లక్ష్మీ ప్రసన్న తెలిపారు. సోమవారం మండల పరిధిలోని మాధవరం సచివాలయ పరిధిలో ఖరీఫ్ ముందస్తు సాగు పద్ధతులు, సలహాలు, సూచనలపై రైతులకు ఆమె అవగాహన కల్పించారు. అనంతరం వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ ప్రతి రైతు తాము పండించే పంటను ఈ క్రాప్‌లో నమోదు చేయాలని ఆర్బీకే సిబ్బందికి సూచించారు. రైతు భరోసా కేంద్రంలో మహిళా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి సలహాలు, సూచనలు తెలియజేశారు. అనంతరం మాధవరం ఆర్బికే కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి చరిత, అగ్రికల్చర్ అసిస్టెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీ వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రమేష్ బాబు అన్నారు. సోమవారం కోగిలేరు ఆర్బీకేలో సర్పంచ్ చేతుల మీదుగా వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. కోగిలేరు ఆర్బీకే పరిధిలో మొత్తం 214 మంది రైతులు ఉండగా ఈ ఖరీఫ్ సీజన్‌కు 350 బస్తాలు వేరుశనగ విత్తనాలు వచ్చాయి. దీంతో రైతులకు ముందస్తు సమాచారం అందించి రెండు రోజుల నుంచి విత్తనాలకు వచ్చిన రైతులకు టోకన్లను అందజేశారు. ఈ నేపథ్యంలో టోకన్లు తీసుకున్న రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, ఎంపీటీసీలు పరందామ, మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గణపతి, సచివాలయ సెరికల్చర్ అసిస్టెంట్ నరేష్, గహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-పుంగనూరు: ఉద్యోగుల న్యాయమైన సమ స్యలు పరిష్కరించేంత వరకు తమ ఆందోళన ఆగదని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు శివయ్య అన్నారు. పుంగనూరు తహశీల్దార్ కార్యా లయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి ఇందిరా సర్కిల్లో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా శివయ్య మాట్లాడుతూ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించిన చీమకుట్టినట్లయినా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యల సాధనకై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్య దర్శులు కెఆర్.సూర్యనారాయణ, గొంతి ఆస్కా రావు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పుంగనూరు అధ్యక్షులు ఆర్.రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి జిఎస్. హరిప్ర సాద్ రెడ్డి, జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ శ్రావణి, మున్సిపల్ టైంస్కేల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి హరినాథ్ రెడ్డి, పుంగనూరు కార్యదర్శి అమర్నాథ్, నాయకులు, మండల విఆర్‌ఓ అధ్యక్షులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S. No. 65 of 2022

Between:
1.S.Subramanyam
2.S.Vinayakam
... Plaintiffs.

And :
M.Kasthuri ... Defendants.

SUMMONS TO THE DEFENDANT

To
M.Kasthuri
W/o Late M.Kannaiah Setty,
D.No.135/2,Bajanagudi Veedhi,
Murakambattu,
Chittoor.
Madam

Please take summons that the above suit filed by the plaintiffs against you and same is posted to **30-06-2023** for your appearance. Please be present on said date at about 10-30 a.m in the above court ,either in person or through your Advocate and file your objections if any, otherwise the matter will be decided in your absence.

T.V.SUBRAMANYAM
Advocate for Plaintiffs,Chittoor